సిఇకి వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, గౌస్ దేశాయి, నారాయణ

మంత్రివర్గంలోకి ముగ్గురు

-ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, టిజి. భరత్‌కు చోటు - పలువురు సీనియర్లకు నిరాశ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నూతనంగా కొలువుదీరిన చంద్రబాబు మంత్రివర్గంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ముగ్గురికి స్థానం దక్కింది. నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే టిజి భరత్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది. జిల్లాలోని పలువురు సీనియర్లకు నిరాశ మిగిలింది...

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా టిడిపి కూటమి ఊహించని స్థాయిల్లో సీట్లను దక్కించుకుంది. 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు, ఒక చోట బిజెపి అభ్యర్థి గెలుపొందారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. నూతనంగా కొలువుదీరిన చంద్రబాబు మంత్రివర్గంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ముగ్గురికి స్థానం దక్కింది. నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే టిజి భరత్‌కు మంత్రి వర్గంలో చోటు దక్కింది. బుధవారం గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంలో మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. బనగానపల్లె నుంచి బిసి జనార్ధన్ రెడ్డి రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందినా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. వైసిపి ప్రభుత్వంలో ఆయన జైలుకు కూడా వెళ్లి వచ్చారు. టిడిపి కోసం బాగా కష్టపడి పని చేశారన్న అభిప్రాయం పార్టీ అధిష్టానంలో ఉండటంతో ఆయనకు మంత్రి పదవి దక్కింది. నంద్యాల నుంచి గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్సీగా ఎన్నికై మండలి ఛైర్మన్‌గాను, మంత్రిగాను పని చేశారు. ఎన్‌టిఆర్ ప్రభుత్వం నుంచి ఆయన టిడిపిలోనే ఉండటం, రాజకీయ అనుభవం ఉండటంతో ఆయనకు మంత్రి పదవి లభించింది. కర్నూలు నుంచి ఎమ్మెల్యేగా టిజి భరత్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్‌పై గెలుపొందారు. యువకులకు అవకాశం ఇస్తే బాగుంటుందనే ఉద్దేశంతో భరత్‌కు మంత్రి పదవి ఇచ్చినట్లు తెలుస్తోంది.

డోన్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మీద కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విజయం సాధించారు. సీనియర్ నాయకులు అయినా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి మంత్రి పదవి కేటాయించకపోవడంతో ఆయనకు నిరాశే దక్కింది. ఆళ్లగడ్డ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన అఖిలప్రియకు కూడా ఈ మంత్రి వర్గంలో నిరాశే ఎదురైంది. ఆమె గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికై పర్యాటక శాఖ మంత్రిగా పని చేశారు. పాణ్యం నియోజకవర్గం నుంచి గెలుపొందిన గౌరు చరిత రెడ్డి కూడా మంత్రి పదవి ఆశించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డిపై ఆమె భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎమ్మిగనూరు నుంచి బివి జయనాగేశ్వరరెడ్డి మాజీ ఎంపీ బుట్టా రేణుకపై గెలుపొందారు. జయనాగేశ్వరరెడికి ఈసారి మంత్రి పదవి మంత్రి పదవి ఇస్తారని ఆశించినా ఆ మేరకు ఫలితం దక్కలేదు.

బీసీ.జనార్ధన్ రెడ్డి బయోడేటా

స్వగ్రామం : యనకండ్ల గ్రామం, బనగానపల్లె మండలం.
విద్యార్హత :ఎస్ఎల్‌సి (మెట్రిక్యులేషన్)
తల్లిదండ్రులు : బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ.
పుట్టిన తేది : 1959 జులై 5వ తేదీ
భార్య : బిసి ఇందిరా రెడ్డి
కుమారుడు : బిసి మనోహర్ రెడ్డి,
కుమార్తెలు : మనోరమ, శ్రీలక్ష్మి
రాజకీయ జీవితం : 2012లో తెలుగుదేశం పార్టీలో చేరి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 2014, 2024 ఎన్నికల్లో బనగానపల్లె ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

మంత్రిగా ప్రమాణం చేస్తున్న బిసి

ఎన్ఎమ్‌డి.ఫరూక్ బయోడేటా



స్వగ్రామం : ముసలిమడుగు, కొత్తపల్లి మండలం.
విద్యార్హత : ఎస్ఎల్‌సి (మెట్రిక్యులేషన్)
తల్లిదండ్రులు : ఇబ్రహీం ఖలీల్, జనత్ బీ.
పుట్టిన తేదీ : 9 జనవరి 1974
భార్య : మహబూబ్ చాంద్
కుమారులు : పర్వీజ్, ఫయాజ్, ఫిరోజ్, ఫాజిల్, ఖలీల్
కుమార్తె : ఫర్వానా
రాజకీయ జీవితం : 1981లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1981లో నంద్యాల కౌన్సిలర్‌గా ఎన్నికై మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. 1985 నుంచి 1988 వరకు చక్కెర పరిశ్రమల, వక్ఫ్ బోర్డు శాఖ మంత్రి పని చేశారు. 1994 నుంచి 1999 వరకూ శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా, 1999 నుంచి 2003 వరకు మున్సిపల్, వక్ఫ్ బోర్డు శాఖ మంత్రిగా, 2003 నుంచి 2004 వరకు ఉన్నత విద్యా శాఖ, వక్ఫ్ బోర్డు శాఖ మంత్రిగా పని చేశారు. 2017 నుంచి 2018 వరకూ మండలి ఛైర్మన్‌గా, 2018 నుంచి 2019 వరకూ ఆరోగ్య శాఖ మంత్రిగా, 2019 నుంచి 2023 వరకూ ఎమ్మెల్సీగా పని చేశారు.

టిజి.భరత్ బయోడేటా

స్వగ్రామం : కర్నూలు
విద్యార్హత : ఎంబిఎ (కార్డిఫ్ యూనివర్సిటీ)
తల్లిదండ్రులు : టిజి వెంకటేష్, స్వరాజ్య లక్ష్మి కుమారి
పుట్టిన తేదీ : 5 ఆగష్టు 1976
భార్య : శిల్పా
సంతానం : విభు, శ్రీఆర్య
రాజకీయ జీవితం : 2014లో టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో కర్నూలు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

మంత్రిగా ప్రమాణం చేస్తున్న భరత్

గాజులదిన్నె ప్రాజెక్టులో
పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లాలో ఏకైక సాగునీటి ప్రాజెక్టు గాజులదిన్నె ప్రాజెక్టు (దామోదరం సంజీవయ్య సాగర్) మరమ్మతుల కోసం చేపడుతున్న పనులు పెండింగులో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషకు బుధవారం సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా సిఇతో వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో గోనెగండ్ల, కోడుమూరు, క్రిష్ణగిరి, దేవనకొండ మండలాల్లోని గ్రామాల్లో 242 ఎకరాలకు సాగునీరు, 125 గ్రామాలకు తాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం పెంచడానికి , ఆధునికరణకు జరుగుతున్న పనులు ఆగిపోయాయని గుర్తు చేశారు. వర్షాకాలం ప్రారంభమైందని ఈ సంవత్సరం వర్షాలు ఆశాజనకంగా కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని సిఇ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాలో విస్తారంగా వర్షాలు గత సంవత్సరం కంటే అధికంగా కురుస్తుండడంతో జలాశయాలకు నీళ్లు వచ్చి చేరుతున్నాయని పేర్కొన్నారు. అధిక వర్షాలు కురిస్తే వరదలు వచ్చే ప్రమాదముందని, ఇలాంటి సందర్భంలో గాజులదిన్నె ప్రాజెక్టు పనులు పూర్తికాక పోవడంతో రైతులు గాజులదిన్నె ప్రాజెక్టు దిగువ ప్రాంతంలో ఉన్న , ఉంటున్న గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఈ ప్రాజెక్టులో నీటి విడుదల కోసం కీలకమైనవి పాతవి కావడంతో వాటి స్థానంలో కొత్తవి అమర్చడానికి నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు ఆ పని పూర్తి కాలేదని తెలిపారు. గేట్లను పైకి ఎత్తేందుకు వీలుగా రోప్ కనెక్షన్ లైలా ప్లేట్ల వంటివి కీలకమైనవని ఆ పనులన్నీ పెండింగులో ఉండడం సరికాదని అన్నారు. ఆనకట్ట సామర్థ్యం పెంచడం కోసం, ఆనకట్ట మరమ్మతులు ఏమాత్రం జాప్యం చేయకుండా పూరన్తి చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- ఎల్ఎల్‌సి సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్న మృతులు

ప్రజాశక్తి - ఆలూరు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి... ఆలూరు మండలం పెద్దహోతూరు గ్రామానికి చెందిన కురువ సోమశేఖర్ (35), హాలహర్వి మండలం పచ్చరపల్లి గ్రామానికి చెందిన కాలింగ (32) హాలహర్వి మండలం బాపురం ఎల్ఎల్‌సి సెక్షన్‌లో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం వారు కెనాల్‌పై గస్తీ నిర్వహించి తిరిగి వస్తుండగా గూళ్యం, బాపురం గ్రామాల మధ్య ఇద్దరు బైక్‌పై వస్తూ అదుపు తప్పి కింద మృతి చెందారు. రాత్రి వర్షం కురుస్తుండడంతో అటువైపు ఎవరూ వెళ్లకపోవడంతో ఉదయం మృతదేహాలను అటువైపు వెళ్లేవారు గుర్తించారు. సోమశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కాలింగకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చిన్న వయస్సులోనే పిల్లలు తండ్రిని కోల్పోవడంతో గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సోమశేఖర్ (ఫైల్)

కాలింగ (ఫైల్)

బడికి వేళాయె..!

- నేటి నుంచి పాఠశాలల పున: ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల తిష్ట

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వేసవి సెలవుల విరామం అనంతరం తిరిగి బడికి వేళైంది. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్ట వేయగా ప్రయివేటు పాఠశాలలు ఫీజుల దోపిడీతో భయపెడుతున్నాయి...

50 రోజుల తర్వాత మళ్లీ బడిగంట మోగనుంది. ఇన్నాళ్లు ఆటపాటలతో గడిపిన పిల్లలు మంగళవారం నుంచి స్కూళ్ల బాట పట్టనున్నారు. నిశ్శబ్దం ఆవహించిన పాఠశాలలు ప్రార్థన గీతాలతో సందడిగా మారనున్నాయి. నూతన విద్యా సంవత్సరం గురువారం ప్రారంభం కానుంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. పాఠశాల విద్యారంగంలో అనేక మార్పులను ప్రభుత్వం చేపడుతున్నా మౌలిక సదుపాయాల కల్పనలో ఏటా లోటు కనిపిస్తూనే ఉంది. ఒకవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు హంగు, ఆర్భాటాలతో విస్తృత ప్రచారం చేస్తూ ప్రవేశాల సంఖ్య పెంచుకుంటుండగా, సర్కారు బడుల్లో సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. నాడు-నేడు పనులతో స్కూళ్లను అందంగా తీర్చిదిద్దుతున్నామని, నాణ్యమైన విద్యావిధానం అందజేస్తామని గత ప్రభుత్వం ప్రకటనలు గుప్పించినా ఆచరణలో మేడిపండు చందంగా మారాయి. నూతన ప్రభుత్వం పాఠశాలలను ఏ విధంగా రూపుదిద్దుతుందోనని అందరూ ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా పాఠశాలల అభివృద్ధిపై సరైన శ్రద్ధ పెట్టకపోతే విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడనున్నారు.

కర్నూలు జిల్లాలో మొత్తం 1462 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 985 ప్రాథమిక, 154 ప్రాథమికోన్నత, 323 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో మొత్తంగా 2,94,854 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. పాఠశాలల్లో మంచినీటి సమస్య వెంటాడుతూనే ఉండగా, మరుగుదొడ్లు ఆశించినస్థాయిలో లేవు. ఇక పాఠశాలలకు ప్రహరీలు లేక రక్షణ కరువైంది. తగినన్ని తరగతి గదులు లేని పాఠశాలలు కొన్ని ఉండగా నిధుల లేమి కారణంగా పలు పాఠశాలల్లో శిథిల దశకు చేరుకున్నా మరమ్మతులు చేయలేదు.

పూర్తి స్థాయిలో రాని పాఠ్య పుస్తకాలు

మొదటి రోజే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలిస్తామని ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు 27 టైటిల్స్‌కు సంబంధించి 46,98,726 పాఠ్య పుస్తకాలు అవసరమని జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించగా జిల్లాకు ఇప్పటి వరకు దాదాపు 30 లక్షల పాఠ్య పుస్తకాలు మాత్రమే అందాయి. ఇందులో 8, 9, 10వ తరగతికి చెందిన పాఠ్య పుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా ఆయా ఎంఈవోలకు చేరనున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 4,66,836 మంది విద్యార్థులు ఉన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటో తరగ తికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయి. 2023-24 విద్యా సంవత్సరానికి 1 నుంచి పది వరకు ఉన్న తరగతులకు స్పెల్-1 కింద 38,18,504, స్పెల్- 2 కింద 13,53,517 పాఠ్య పుస్తకాలు అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ ఏడాది మాత్రం 46,98,726 పాఠ్య పుస్తకాలు అవసరమని నివేదిక ఇచ్చారు. గతేడాదికి ఈ ఏడాదికి తేడా చూస్తే 4,73,298 పాఠ్య పుస్తకాలు ప్రతిపాదనల్లోనే తగ్గాయి. విద్యార్థులకు అవసరమైన స్థాయిలో పుస్తకాలు రాకపోవడం వల్ల పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులందరికీ అన్ని సబ్జెక్టుల పుస్తకాలు అందడం అనుమానంగానే ఉంది.

టిజిభరత్ మంత్రి అవడంతో కర్నూలులో సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు

టిజి భరత్ మంత్రి కావడంతో టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఎపి రాష్ట్ర మంత్రిగా కర్నూలు ఎమ్మెల్యే టిజి భరత్ ప్రమాణస్వీకారం చేయడంతో కర్నూలులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, టిజి భరత్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. మౌర్య ఇన్లోని టిజి భరత్ కార్యాలయం వద్ద రంగులు చల్లుకొని టపాసులు పేల్చారు. ప్రకాష్ నగర్ ఆర్చి వద్ద సీఎం చంద్రబాబు నాయుడు, టిజి భరత్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ధర్మపేట సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం కొండారెడ్డి బురుజువద్ద కేక్ కట్ చేసి టపాసులు పేల్చి డాన్సులు చేశారు.

చంద్రబాబు సిఎం కావడంతో సంబరాలు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం దొడ్డి పాడు గ్రామానికి చెందిన పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆదేశాలకు మేరకు ముస్లిం మైనార్టీ నాయకుడు దొడ్డిపాడు మెహబూబ్‌బాష ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్‌తో సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలు రవి,వెంకటేష్, మెహబూబ్‌బాషా, ధనుంజయ, రామకృష్ణ, ఈశ్వర్‌రెడ్డి, రాజీవ్, మాసుమ్, శుకూర్, అబ్బిరెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్దటేకూరు వెంకటప్ప, నాగరాజు, కాసీం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మద్దికేర : మద్దికేర మండలంలో ఉన్న ముందస్తు అడ్మిషన్ల విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. బుధవారం మద్దికేర ఎంఇఒ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను వెంటనే సీజ్ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు , యూనిఫాంల పేరుతో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. అను మతులు లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఫీజులు పేర్లతో తల్లిదండ్రుల రక్తం తాగుతున్నవిద్యా సంస్థలపై చర్య తీసుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సీఎం ప్రమాణస్వీకారాన్ని వీక్షించిన అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ వేడుకను కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్‌జి.సృజన వీక్షించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరిపల్లిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఏడు చోట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేసింది. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఒ మధుసూదన్ రావు, ఇతర జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఆర్అండ్‌బి ఎస్ఇ నాగరాజు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, హౌసింగ్ పిడి సిద్ధలింగమూర్తి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, కర్నూలు ఆర్‌డిఒ శేషిరెడ్డి, కలెక్టరేట్లోని వివిధ కార్యాలయాల సిబ్బంది,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ సునయన ఆడిటోరియం నుంచి వీక్షిస్తున్న కలెక్టర్, జెసి , అధికారులు

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు సంబరాలు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకు కర్నూలు జిల్లా ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ పక్షాన కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధన్యవాదాలు తెలిపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు విసిహెచ్ వెంగల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి జవహర్లాల్, కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎంసి కాశన్న, ఎం.రామకృష్ణ, పత్తికొండ అధ్యక్షులు సాయిబాబా, ఆలూరు అధ్యక్షులు మోహన్, కోడుమూరు అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, ముర్తుజావలి, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సర్వీస్ సంఘం జిల్లా అధ్యక్షులు వి.రవి ప్రకాష్, వెటర్నరీ ఉద్యోగుల ఫెడరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, మద్దిలేటి , ప్రభుత్వ 4 తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షులు మద్దిలేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు సంబరాలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

అధికారులకు సిపిఎం కర్నూలు మండల కమిటీ సూచన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం కర్నూలు మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి హాజరైన కెవి.నారాయణ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే సమయమని అన్నారు. ఈ కాలంలో ఎక్కువగా దోమలు, ఈగల వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వాటి బారిన పడకుండా ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. మండల అధికారులు గ్రామాలు మొత్తం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురుగు కాలువలని శుభ్రం చేయించాలని కోరారు. గ్రామాల్లో చెత్త చెదారం లేకుండా మురుగు గుంతలు లేకుండా పూడిచివేయాలని, రోడ్డుపైన ఉన్న గుంతలను మరమ్మతులు చేయాలని అన్నారు. ప్రతిరోజు పరిశుభ్రమైన మంచినీటిని ప్రజలకు అందించాలని, బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు. వర్షం నీరు నిలవడానికి ఎక్కడ తావివ్వకుండా చూసుకోవాలని, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి హుస్సేనయ్య మాట్లాడుతూ ఎలాంటి కలుసీత నీరు లేకుండా శుభ్రమైన నీటిని అందించాలని అన్నారు. గతంలో అనేక వార్త పత్రికల్లో వచ్చినట్టు కలుసిత మైన నీటి వలన ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. సిపిఎం మండల నాయకులు రాఘవేంద్ర ,బాలపీర, మృత్యుంజయుడు, బీసన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెవి.నారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎండి.ఆనంద్‌బాబు

కొత్త ప్రభుత్వం దృష్టికి డప్పుకళాకారుల సమస్యలు

15న జిల్లా కమిటీ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కొత్త ప్రభుత్వం దృష్టికి డప్పుకళాకారుల సమస్యలను తెలిపేందుకు ఈనెల 15న కర్నూలులో నిర్వహించే డప్పు కళాకారుల జిల్లా కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలు కార్మిక కర్షక భవన్లో కర్నూలు మండల డప్పు కళాకారుల సమావేశం మండల కార్యదర్శి జె వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎండి ఆనంద్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం డప్పు కళాకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. తరతరాలుగా అవమానాలకు గురవుతూ సమాజం అంతటికి ఉపయోగపడుతూ వస్తున్న డప్పు కళకు సుదీర్ఘ పోరాటం అనంతరం పెన్షన్ను సాధించుకుంటే.. అందరికీ పెన్షన్లు పెంచుతూ వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితులైన డప్పు కళాకారులకు మాత్రం పెంచలేదన్నారు. వృత్తిదారుల పెన్షన్ పెంపు, పెన్షన్ వయసు తగ్గింపు, కళాకారులు అందరికీ డప్పు, గజ్జలు, డ్రెస్సు పంపిణీ, ప్రమాద బీమా సౌకర్యం, ప్రయాణాల్లో రాయితీలాంటి డిమాండ్ల సాధన కోసం సమగ్రంగా చర్చించి నూతన ప్రభుత్వం ముందు ఉంచేందుకు డప్పు కళాకారుల సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని ఈనెల 15న కర్నూలు కార్మిక కర్షక భవన్లో నిర్వహిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారుల సంఘం ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో డప్పు కళా కారుల సంఘం మండల నాయకులు జయ రాముడు, ఏసన్న, బిచ్చన్న, మద్ది లేటి, నాగరాజు, శేషన్న, ఆనందం, పాపన్న, రోగెన్న, సంటెన్న, నాగశేషులు, స్వా ములు, శ్రీనివాసులు, రంగాలు, నాయకులు పాల్గొన్నారు.

MISSING PASSPORT

I, SHAIK JABIR HUSSAIN, S/o.SHAIK MOHAMMED HANIF, R/o.H.No.46/143, Budhwarpeta, One Town, Kurnool-518001 have lost My Indian Passport Bearing No.M 1794162 while I was shifting of my house on 12-03-2023 if any one found please inform at the above address Contact Cell No.8328196314.

ఎపిఇఎపి సెట్, నీట్ ఫలితాల్లో 'దీక్ష' జయభేరి

- అతి తక్కువ ఫీజుతో పేద విద్యార్థులకు ఆసరా

- కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈనెల 11న విడుదలైన ఎపిఇఎపి సెట్-2024, నీట్-2024 ఫలితాల్లో దీక్ష కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఆదోని డివిజన్ టాపర్లుగా దీక్ష విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం వారిని సన్మానించారు. ద్వితీయ సంవత్సరంలో జి.రంగమ్మ ఎపిఇఎపి సెట్-2024లో 2203వ ర్యాంకుతో, జి.ఉమ్మే హఫ్సా నీట్-2024 370 మార్కులతో డివిజన్ టాపర్లుగా ప్రతిభను చాటారని కళాశాల సిఇఒ తిరుమలరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పి.సోనాలి 5,640, బి.నందిని 7,939, కె.ఇందు 7,941, ఎమ్.సునీత 8,226, బి.ధరణి 9,193, సాయిసింహ 9,960, ఆకాష్ 11,238, తనాజ్ 11,396 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఎపిఇఎపి సెట్ ఫలితాల్లో 10 వేల ర్యాంకులోపు ఏడుగురు విద్యార్థులు సాధించి దీక్ష కళాశాల డివిజన్ టాప్ నిలిచిందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయికి మించి నాణ్యమైన విద్యనందిస్తుందని, మంచి ఫలితాలు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. 2022-23 ఫలితాలతో పోలిస్తే ఈఏడాది 60 శాతం అధికంగా ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యం, అధ్యాపకులు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి, కళాశాల అకాడమీ డైరెక్టర్స్ పవన్, శివ పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న తిరుమల రెడ్డి

ఫుట్‌బాల్ కోచ్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఫుట్‌బాల్ కోచ్ మాబుసాబ్ ఆరోగ్య పరిస్థితిపై పట్టణానికి చెందిన క్రీడాకారులు చలించి స్పందించారు. గత నెల రోజులుగా న్యుమోనియాతో బాధపడుతున్న మాబుసాబ్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మిగనూరు ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు కలిసి రూ.1.05 లక్షల నగదును ఆర్థిక సహాయంగా బుధవారం అందించి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా బాధిత కుటుంబానికి వైఎఫ్‌సి క్రీడా సభ్యులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎఫ్‌సి క్రీడా సభ్యులు విక్రమ్, పెద్ద ఈరన్న, ప్రసాద్, వీరేష్, ముని, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, హనీఫ్, కరుణాకర్ రెడ్డి, శ్రీరాములు, సిజి.ఈరన్న, విజయ్, చాంద్, లతీఫ్, నరసింహరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న క్రీడాకారులు

పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యం

- భవిత హోమ్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - ఆదోని

పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది భావితరాల ఆరోగ్యాన్ని కాపాడుతుందని భవిత హోమ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, కార్తీక్ తెలిపారు. బుధవారం ఆదోనిలోని ప్రధాన రోడ్డు, పార్కుల వద్ద 140 మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలను దత్తత తీసుకొని వాటిని పరిరక్షించేందుకు ముందుకు రావాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు యువత సంకల్పించాలని తెలిపారు.

మొక్కలు నాటుతున్న సభ్యులు

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని ధణాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డి.శ్రీనివాసులు (59) బుధవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాసులు స్వస్థలం ఆస్పరి మండలం చిన్న హోతూరు. ఆయనకు భార్య, ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. యుటిఎఫ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వ్యక్తి అని, యుటిఎఫ్‌లో సీనియర్ సభ్యులు మృతి చెందడంతో యుటిఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. శ్రీనివాసులు స్వగ్రామం చిన్నహోతూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

అభినందిస్తున్న డిటిఎఫ్ తాలూకా కమిటీ సభ్యులు

డిటిఎఫ్ బాధ్యులకు అభినందన సభ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర కమిటీకి ఎన్నికైన డిటిఎఫ్ బాధ్యులను అభినందించారు. బుధవారం ఎమ్మిగనూరు డిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సమావేశం రామన్న అధ్యక్షతన జరిగింది. కర్నూలు జిల్లాకు చెందిన కెరెకృష్ణను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, గట్టు తిమ్మప్పను రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా కె.వీరన్న, జిల్లా అధ్యక్షులుగా విజి.వెంకటరాముడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాలూకా కమిటీ ఆధ్వర్యంలో వారిని జిల్లా కార్యదర్శి రామన్న, ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందించారు. జిల్లా బాధ్యులు గోట్ల చంద్రశేఖర్, మోహన్, శ్రీనాథ్ రెడ్డి, వెంకటేశప్ప, నాగరాజుగౌడ్, ఈశ్వర్ రెడ్డి, వెంకటేశప్ప, గంగాధర్, రవీంద్ర, కిరణ్, వీరేష్, దేవేంద్ర, రాఘవేంద్ర, శ్రీనివాసులు, రంగస్వామి, వెంకటాచలం పాల్గొన్నారు.

మంత్రివర్గంలో వాల్మీకులకు అన్యాయం

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

సార్వత్రిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన వాల్మీకులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించకుండా అన్యాయం చేశారని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాల్మీకి దస్తగిరి నాయుడు, పట్టణ సలహాదారులు అడ్వకేట్ అలిగేర రామాంజనేయులు విమర్శించారు. బుధవారం ఆదోనిలోని బీసీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ముగ్గురు వాల్మీకి ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరామ్, పార్థసారథిని విస్మరించడం శోచనీయమన్నారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటీ నుంచి ఇంతవరకు మంత్రి పదవి దక్కలేదన్నారు. రెండో జాబితాలోనైనా చోటు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న దస్తగిరి నాయుడు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి

ప్రజాశక్తి - ఆలూరు

ప్రభుత్వ శాఖలో అవుట్‌సోర్సింగ్ విధానంపై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని ఎపి మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధారాణి కోరారు. బుధవారం ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమమంటూ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్)ను ఏర్పాటు చేసినా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల స్థితిగతులపై ఓ కమిటీని నియమించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సర్వీసును పరిగణనలోకి తీసుకుని కాంట్రాక్టులోకి మార్పు చేయాలన్నారు.

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి జోరు వానలో కూడా సంబరాలు జరుపుకున్నారు. టిడిపి ఇన్‌ఛార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ఆదేశాల మేరకు పట్టణంలో సంబరాలు ఘనంగా జరిగాయి. టిడిపి వ్యవస్థాపకులు, కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు విగ్రహానికి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, యువ నాయకులు సిద్ధార్థ నాయుడు, మల్లి, ముజీబ్, సజ్జాద్‌లు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. నాయకులు బాబు నాయుడు, శ్రీనివాస్ చౌదరి, వలీ, లింగన్న గౌడ్, కృష్ణ, హర్ష, శ్రీరాములు, హనుమంతు పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని రాఘవేంద్ర సర్కిల్‌లో బాణసంచా పేల్చి సంబరాలతో మిఠాయిలు పంచి ఒకరికొకరు తినిపించుకున్నారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు ప్రజలు స్వస్తి చెప్పి చంద్రబాబుకు పట్టం కట్టారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. ఎంపిటిసి సభ్యులు నక్కి వెంకటేష్, నాయకులు చిన్న సుంకప్ప, హండే అనుమంతు, వనికె నాగరాజు, గనేకంటి రఘు, మేకల నరసింహ, వర్ధిరాజులు, ఏబు, పౌలు, పేతూరు, నథానియేలు, వీరేష్ పాల్గొన్నారు. **చిప్పగిరి** అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ, ఎంపిటిసి రజిని, మాజీ కన్వీనర్ భీమప్ప ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి, ఎన్‌టి.రామారావు చిత్రపటానికి పూలమాల వేసి హారతి ఇచ్చారు. అనంతరం బాణసంచా పేలుస్తూ బాలికలతో కేక్ కట్ చేయించి ఒకరినొకరు తినిపించుకున్నారు. తాలూకా మహిళా అధ్యక్షులు శ్రీలక్ష్మి, జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు తిమ్మయ్య, అంపయ్య, వన్నాల ఆంజనేయులు, గద్దల రామచంద్ర, మాజీ కన్వీనర్ కిష్టప్ప, పోతరాజు రాముడు, ఐ టిడిపి సభ్యులు హరినాథ్, మాజీ సర్పంచి శివలింగ, కరివేముల గోవిందు, ఎల్లంకి నాగరాజు, క్రరి గోవిందు, పురుషోత్తం, కొండ నెట్టప్ప, సునీల్ యాదవ్, పులికొండ, అంజి యాదవ్, జనార్ధన స్వామి, బోగేష్, మేకల రామాంజిని, ఓబయ్య పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సంబరాల్లో మునిగి పోయారు. గాంధీ పార్కులో టిడిపి మండల మాజీ కన్వీనర్ తిమ్మన్న, బిజెపి తాలూకా ఇన్‌ఛార్జ్ వెంకటరాముడు, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు సంజప్ప ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు అరవింద్, మనోజ్, ప్రసాద్, కార్తీక్, విశ్వనాథ్, వినోద్‌లు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సర్పంచి అంజినయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు రఘు, కల్యాణ్, సాయి, వీరేష్, దినేష్, మహేంద్ర, మహేష్, సతీష్, నరేష్, మురళీ, మహానంది, మారేష్, వీరేష్, మహానంది, ఇస్మాయిల్ పాల్గొన్నారు. **హోళగుంద**లోని బస్టాండ్‌లో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జ్ బి.వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు బాణసంచా పేల్చి కేక్ కట్ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్, కోనేరు దుర్గయ్య, పంపాపతి, ఎర్రి స్వామి, పింజరి పీరన్న మాట్లాడారు. టిడిపి మండల మాజీ కన్వీనర్ ఈరన్న గౌడ్, బసవ సూరన్న, దిద్ది వెంకటేష్, టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **దేవనకొండ**లోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. అలాగే నగిరి యువత ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణవీధుల గుండా బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, మల్లయ్య, రాజశేఖర్ గౌడ్, నాగరాజుగౌడ్, మస్తాన్, మలకన్న, కుక్కల తిమ్మయ్య, నగిరి బాలకృష్ణ, షుకూర్ బాషా, ఆనంద్, బైరెడ్డి పెద్ద కౌలుట్ల పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని వీరంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు సంజీవయ్య ఆచార్యులు ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత అల్పాహారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ... టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వైసిపిని మట్టి కరిపించి రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుపొందారని తెలిపారు. బాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తున్న సందర్భంగా గ్రామంలో ప్రజలకు ఉచితంగా అల్పాహారాన్ని అందించినట్లు చెప్పారు.



ఆదోనిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆస్పరిలో...

మంత్రాలయంలో మాట్లాడుతున్న నాయకులు

చిప్పగిరిలో టిడిపి సంబరాలు

గోనెగండ్లలో అల్పాహార కేంద్రం వద్ద గ్రామస్తులు

దేవనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

హోళగుందలో మాట్లాడుతున్న నాయకులు

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 141/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

S.Sreedhar మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) S.Sreedhar S/o S.Srinivasulu, H.No.51-15A- 18-12A, Vanijya Nagar, Near SAP Camp, Kurnool.
2) G.Vijaya Bhaskar S/o G.Rangaiah, ASI Bethamcharla Police Station, Kurnool (Dt).
3) J.Manjunath Guptha S/o J.Venkateswarlu, H.No.77-5-1, Chinthalamuni Nagar, Kurnool.
4) S.Venkatesh S/o S.Srinivasulu, H.No.51-15A-18-12A, Vanijya Nagar, Near SAP Camp, Kurnool.

...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,22,464=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 143/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

G.Rathnam మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Rathnam S/o G.Ramudu, 50-705-A6, Bprlagate, Kurnool.
2) J.Giddaiah, S/o J.S.N. Giddaiah, S.G.Teacher, M.P.P. School, H.No.4/33 T.Gokulapadu, Krishnagiri (M), Kurnool (Dist)
3) K.Maddilety, S/o K.Pullanna, Panchayat Secretary, M.P.DO. Office, Orvakal, Kurnool (Dist)
4) D.Venkateswarlu, S/o Bala Dasari, S.G.T, M.E.O. Office, Bandi Atmakur, Kurnnol (Dist).

...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,11,550=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 139/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

B.Venkateswarlu మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) B.Venkateswarlu, S/o B.Subbanna, H.No.4-85, B.C.Colony, Amadaguntla, Kodumur (M), Kurnool.
2) B.Krishna Kumari, D/o B.Kowlutlaiah Panchayat Secretary, M.P.P.Office, Dhone, H.No.429-24, Bhaskar Nagar, Kurnool.
3) B.Krishnudu, S/o B.Naganna, Community, Volunteer, APRPRP (Velugu) D.R.D.A. Collectorate, Kurnool (Dist).
4) K.Venkata Rama Krishna Reddy, S/o Kamallu Thippa reddy, H.No.2-232, Pyalakurthy, Kodumuru (M), Kurnool (Dist).
5) K.Vasundhara, W/o B.Nagaraju Setty, Mandal Training Co-ordinator A.P.R.P.R.P, Collectorate, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,35,432=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 146/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

J.Yamuna Devi మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) J.Yamunadevi D/o J.Venkateswarlu, T.G.T Biological Science, MJPAPGCWR, School & Jr.College, for Girls, Arekal, Kurnool (Dist).
2) M.Raju, S/o M.Narasimhulu, Ahender, DM & HO, Govt Generl Hospital, Kurnool.
3) N.Thirujala rao, S/o N.Krishnudu, Sr.Accountant, Tresuries and Accounts Department, DTO, Kurnool.
4) C.H.Stereenson S/o C.Isaiah, Asst.Engineer, AP. State Housing Corporation, Kurnool.
5) K.Maddilety, S/o K.Pullanna, H.No.76-97-2149, A3, Nagendra Nagar, Bellary Road, Kurnool.

...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.6,78,209=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో

O.S.No.1592/2022

సోమిశెట్టి శ్రీనివాసులు. ...వాది

-VS-

పోలిశెట్టి వెంకటరమణ వగైరా. ...ప్రతివాది

3,4 ప్రతివాదులకు దావా సమన్లు

3) ఎ.సంజప్ప తండ్రి లేట్ ఎ.సంజప్ప, వ్యాపారం, ఇంటినెంబర్ 43/8/ఎఫ్ ఆర్, ఎన్.ఆర్.పేట, కర్నూలు.
4) ఎ.చంద్రమోహన్ తండ్రి లేట్ ఎ.సంజప్ప, మెడికల్ రిప్రజెంటటీవ్, ప్లాట్ నెం.309, బి.కె.టవర్స్, సప్తగిరినగర్, కొత్త అయ్యప్పస్వామి గుడి దగ్గర, కర్నూలు.

పై నెంబర్ దావాలో వాది దావా షెడ్యూలు ఆస్తిలో తనకు రావలసిన 1/10 బాగం ఇప్పిచమని మరియు కోర్టు ఖర్చులు కొరకు దావా దాఖలు చేసినారు. ఇందులో 3,4: ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 20-06-2024 తేది పగలు 10.30 గం॥లకు పైకోర్టులో హాజరు అయి తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

SCHEDULE

The plots situated in survey No.391 (Approved for House plots as LP No.246/82) of Kallur Village situated in 45th ward of Kurnool Municipal Corporation area, (Near Door Number 45/203-k-2-A), Plot bearing Numbers 64, 65, 66 and 67 as measuring 10,400 SFT or 11155.55 Sq Yards, Kallur Mandal, Kurnool District, within the Sub-Registration of Kurnool and Registration District of Kurnool.

Boundaries:
East: Plot bearing numbers 63 and 68;
West: 40 Feet Road;
North 33 Feet Road;
South: 60 Feet Road;

Measurements:-
East-West : 80 Feet or 24.3840 Meters;
North-South : 130 Feet or 39.6240 Meters;
Total Extent : 10400 Sft or 11155.55 Sq. Yards

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి.నాగలక్ష్మి రెడ్డి,
వాది పరం అడ్వకేట్,
కర్నూలు.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANTS
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
(O/O. DISTRICT REGISTRAR) KURNOOL.
Dispute No. DRA/CFS/15/2024.

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kurnool Branch, Rep. by its Foreman ...... **DISPUTANT**

VS

SK.AbdulKhader & 4 Others
1) SK.AbdulKhader S/o SK.Umar, aged 40 years, Gold Smith business, D.No.21-3-128 Main Road,, Janda Street, Nellore.
2) SK.Salam S/o SK.RahmathullaSaheb, aged 57years, Car sales business, Flat No.G2, 1"Floor, west gate apartments, Gandhinagar, vedayapalem, Nellore.
3) SD.Imtiyaz S/o SD.Khajamohiddin, aged 32 years, Gold smith business, D.No.20-4-618,meclains road, Old bypass Road, Nellore.
4) Md.Mizbabanu W/o SK.Abdulkhader, aged 37 years, D.No.21-3-128, main road, Jandastreet, Nellore.
5) SD.Niyaz S/o SD.Khajmohiddin aged 43 yearsD.No.20-4-618, meclains road, Old bypass Road, Nellore.

.... **OPPONENTS**

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 4,16,128/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 26th day of June 2024 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your apperance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court on this th 26th day June 2024.

Deputy Registrar of Chits, Kurnool.

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 140/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

V.Ramalingeswara reddy మరియు 1 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 2 గురికి నోటీసులు

1) V.Ramalingeswara Reddy S/o V.Swamy reddy, Plot No.78 & 79, Skandhanshi Manoharam, Sudhireddy Palli, Kurnool (Dist).
2) Y.Indira, W/o V.Ramalaingeswara Reddy, Audit officer, Setate Audit S.K.Univercity, Anantapur, Plot No. 78 & 79, Skandhanshi Manoharam, Sudireddy Palli, Kurnool (Dist)

...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.61,300=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 2వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANTS
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
(O/O. DISTRICT REGISTRAR) KURNOOL.
Dispute No. DRA/CFS/22/2024.

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kurnool Branch, Rep. by its Foreman ...... **DISPUTANT**

VS

M/S. Style Hunt Prop. of D. Jagadeesh & 3 Others
1) M/s. Style Hunt Prop. of D. Jagadeesh, S/o. D. Chandraiah, aged 31 years, D.No. 45/142-27-B, SVR Colony, Kurnool.
2) Devisetty Sukesh, S/o. D. Chandraiah, aged 34 years, working as Development Officer, LIC of India, Tadipartri. Ananthapuramau Dist. Residing D.No. 3-5-52 B-1, Krishnapuram, 1st Road, Tadipartri. Ananthapuram Dt.
3) Ediga Sreenivasulu Goud S/o. E. Jagan Mohan Goud, S/o. E. Jagan Mohan Goud, aged 41 years, working as Conductor, APSRTC, Kurnool Depot-2, Kurnool. Residing D.No. 45/203-A4, Near Venkateswara Swamy Temple, Ashok Nagar, Kurnool.
4) M. Surendra S/o. M. Veeraiah, aged 38 years, Plot No. 403, Raghunantha Residency, Raghavendra Nagar, Nr. Dhyankendram, Kurnool.

... **OPPONENTS**

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 2,08,882/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 26th day of June 2024 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your apperance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court on this th 26th day June 2024.

Deputy Registrar of Chits, Kurnool.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANTS
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
(O/O. DISTRICT REGISTRAR) KURNOOL.
Dispute No. DRA/CFS/17/2024.

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kurnool Branch, Rep. by its Foreman ...... **DISPUTANT**

VS

GuturuSubramanyam & 4 Others
1) GuturuSubramanyam S/o G.Nagaraju, aged 36 years, M/s. Subramneswara Enterprises, D.No.43/8-F-9,N.R.Peta, Opp: Smile Dental Clinic, Kurnool, Residing D.No. Villa No.5, Sunkesula Road, Sai SreePalmtree Villas, Mamidalapadu, Kurnool.
2) AluvalaBalavenkataSuwresh S/o A.Lakshmi Narayana, M/s ABV.Suwresh Enterprises, D.No.76-119-B,39, Mahaveernagar, NH-44 Road, Kurnool.
3) ShaikJakir Hussain S/o S.Mohammed Akbar Aged 53 years, working as Manager, Mahalakshmi Digital Cable and Communication Pvt, Ltd, Kurnool. Flat No.208,2nd floor, U.Con Paradise, V.R.Colony, Kurnool.
4) Bhuma Sandeep Kumar Reddy S/o B.Bramhananda Reddy aged 32 years, Civil Construction Business, Residing D.No 5-16, O.C.Colony, W. Kothapallle (v), Dorinipadu (M) Kurnool Dt.
5) GuturuNagaraju S/o G.Subramanyam, D.No. Villa No.5, Sunkesula Road, Sai SreePalmtree Villas, Mamidalapadu, Kurnool.

.... **OPPONENTS**

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 3,91,412/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 26th day of June 2024 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your apperance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court on this th 26th day June 2024.

Deputy Registrar of Chits, Kurnool.

మహారాజ శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబర్ : 147/2023

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్. కర్నూలు బ్రాంచి. ...డిస్‌పుటెంట్

వర్సెస్

M.Viswanath Reddy మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1). M.Viswanath reddy, S/o M.Venkata rami reddy, H.No.87/1108 M-1-C-1, Revunue ward : 87, Mothaer Land B.Comp, Kurnool.
2). B.K.Seshanna S/o B.K.Naganna, D.No.69-556-A, Joharapuram, Kurnnol.
3) V.V.N.R.Anil Kurnool S/o V.Venkata Subbaiah, H.No.8415-C1, Raghavendra Nagar, Kurnool.
4) G.Parameswarudu, S/o G.Subba Reddy, H.No.8-80, Dudenkula Streeet, Midthur (V) & Mandal, Kurnool (Dist).
5) M.Venkata Rami Reddy, S/o M.Subbareddy, H.No.3-129 Pamulapadu, Kurnool (Dist).

...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.10,12,062=00 రాబట్టుకొనుటకు గాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 26-06-2024వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 26-06-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANTS
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
(O/O. DISTRICT REGISTRAR) KURNOOL.
Dispute No. DRA/CFS/16/2024.

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kurnool Branch, Rep. by its Foreman ...... **DISPUTANT**

VS

Shaik Abdul Khader & 5 Others
1) Shaik Abdul Khader S/o SK.Umar, aged 40 years, Gold smith business, Residing D.No.21- 3-128, Andhra bank Road, Janda Street, Nellore.
2) Syed Niyaz, S/o S.D.Khaja Mohiddin,aged 43 years, Gold smith business, Residing D.no.20-4-618,Meclains Road, Near MD.Rafi Hospital Street. Kotamitta, Nellore.
3) Shaik Gafar S/o .SK.Mahboob Basha aged 43 years, Gold ornaments making business, Residing D.No.20-5-9, Virat nagar, Old bypass Road, Khatiya maszid Road, Nellore.
4) Shaik Shafiya W/o Sk.Gafar aged 36 years, Gold making business, Residing D.No.20-5- 9, Virat nagar, Old bypass Road, Khatiya maszid Road, Nellore.
5) Pedamala.Satyanarayan Rao S/o P.Krishnaiah Residing D.No.15-212, Kamakshi Towers, Subedarpet, Nellore.
6) Mohmmed Mizb Banu W/o SK.Abdul Khader Residing D.No.21-3-128, Andhrabank Road Janda Street, Nellore.

.... **OPPONENTS**

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 4,16,131/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 26th day of June 2024 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your apperance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court on this th 26th day June 2024.

Deputy Registrar of Chits, Kurnool.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANTS
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS
(O/O. DISTRICT REGISTRAR) KURNOOL.
Dispute No. DRA/CFS/21/2024.

Between :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Kurnool Branch, Rep. by its Foreman ...... **DISPUTANT**

VS

ShaikJakir Hussain & 4 Others
1) ShaikJakir Hussain S/o S.Mohammed Akbar Aged 53 years, working as Manager Mahalakshmi Digital Cable and Communication Pvt, Ltd, Kurnool. Flat No.208, 2nd floor, U.Con Paradise, V.R.Colony, Kurnool.
2) Shaik Abdul Muveen S/o S.MohammedAkber aged 57 years, working as Agricultural Extension Officer, O/o The Asst. Director of Agriculture (R), Kurnool. D.No.49-50A-B7F, Upstair, Lakshminagar, near Bilal Masjid, B. Camp, Kurnool.
3)Kondurivenkateswarasuryanagendra Dattu S/o K.Subbanna aged 52 years, working as Accountant, Mahalakshmi Digital and Communication Pvt, Ltd, Kurnool. D.No. 44/19AJ2, Near Radhakrishna Hospital, Rajastreet, Prakashnagar, Kurnool.
4) GuturuSubramanyam S/o G.G.Nagaraju, aged 40 years, M/s.Subramaneswara enterprises, D.no.43/8-F-9, NR.Peta, Opp.Smile dental clinic, Kurnool. D.no.villa no.5, SS..Plamtree villas, Mamidalapadu, Kurnool.
5) ShaikNasirnsultana W/o S.Jakir Hussain,, aged 53years, Flat No.208 2nd floor, U.Conparadise, VR. Colony, Kurnool.

.... **OPPONENTS**

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs. 2,63,090/-** against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the 26th day of June 2024 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your apperance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court on this th 26th day June 2024.

Deputy Registrar of Chits, Kurnool.